


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి: 04 సంచిక: 45 గురువారం, అక్టోబర్ 22, 2026 వెల: రూ.4.00


# అధికారుల సెలవులు..
# అక్రమ కల్తీ కల్లుకు వరమా?

**నిజామాబాద్ లో ఆబ్కారీ పర్యవేక్షణపై ప్రశ్నలు**
**డైజోఫామ్ కల్తీ ఆరోపణలపై చర్యలేవి?**
**దసరా వేళ కల్లు విక్రయాలపై నిఘా ఏది?**
**శాంపిల్ల సేకరణ లితనిఖీలపై స్పష్టత ఏది?**

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

పండుగ వేళ ప్రజలు ప్రశాంతంగా సంబరాలు జరుపుకోవా ల్సిన సమయంలో నిజామాబాద్ జిల్లాలో కల్లు విక్రయాల పర్యవేక్షణపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆబ్కారీ శాఖ జిల్లా స్థాయి అధికారి సెలవులో ఉండటం, ఎస్ఎహ్ ఓ సైతం సెలవులో వెళ్లినట్లు సమాచారం రావడంతో క్షేత్ర స్థాయిలో ఆక్రమ కల్లు విక్రయాలు, కల్తీ కల్లు ఆరోపణలపై పర్యవేక్షణ ఎవరు చేస్తున్నారన్న సందేహాలు వ్యక్తమవుతు న్నాయి. అధికారులు సెలవులో ఉన్నంత మాత్రాన శాఖాపరమైన బాధ్యతలు నిలిచిపోవు. ప్రత్యామ్నాయ అధికారులకు బాధ్యతలు అప్పగించి, నిరంతర తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కల్తీ కల్లు ఆరోపణలు, పట్టించుకునే వారేరీ..?**

జిల్లాలోని కొన్ని కల్లు కాంపౌండ్లలో కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. కల్లులో డైజోఫామ్ వంటి పదార్థాలు కలుపుతున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్న నేపథ్యంలో అబ్కారీ శాఖ అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. అయితే, ఈ ఆరోప ణలను నిర్ధారించేందుకు సంబంధిత




కాంపౌండ్ల నుంచిశాంపిల్లు సేకరించి, గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఆరోపణలు నిజమైతే ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున అధికారులు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది.


వివరాలు 2లో


## సెంగోల్ రూపశిల్పి ఉమ్మిడి ఎతిరాజ్ కన్నుమూత

- చారిత్రక రాజదండం రూపకల్పనలో కిలక పాత్ర
- నెహ్రూకు అందించిన సెంగోల్‌తో చిరస్మరణీయం
- కొత్త పార్లమెంటులో సెంగోల్‌కు ప్రత్యేక గౌరవం
- ఎతిరాజ్ మృతిపై ప్రధాని మోదీ సంతాపం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21 మన దునియా,**




చారిత్రక సెంగోల్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన ఉమ్మిడి ఎతిరాజ్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తమిళనాడుకు చెందిన సంప్రదాయ కుటుంబంలో జన్మించిన ఎతిరాజ్ తన కళానైపుణ్యంతో దేశ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూకు అందించిన చారిత్రక సెంగోల్ తయారీలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, చారిత్రక వారసత్వాన్ని ప్రతిబింబించే ఈ రాజదండం రూపకల్పనలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన మరణం పట్ల కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ సంతాపం ప్రకటించారు.

## 2028 నాటికి పోలీసు ఖాళీలన్నీ భర్తీ చేస్తాం: సీఎం

- పోలీసు శాఖలో మరో ఐదు వేల ఉద్యోగాలకు అనుమతి
- అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం: రేవంత్ రెడ్డి
- విధి నిర్వహణలో మరణిస్తే కోటి నుంచి రెండు కోట్ల వరకు పరిహారం
- హోంగార్డుల కుటుంబాలకు పరిహారం రూ.10 లక్షలకు పెంపు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 21 మన దునియా,**

తెలంగాణ పోలీసు శాఖలో సిబ్బంది కొరతను పూర్తిగా అధిగమించేందుకు విడతలవారీగా నియామకాలు చేపట్టి 2028 నాటికి అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, సమాజ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు సిబ్బంది త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.




వివరాలు 2లో


## కళలు ప్రజలందరికీ చేరాలి: రాష్ట్రపతి

- లలితకళా అకాడమీ పురస్కారాలు ప్రదానం
- జాతీయ కళా ప్రదర్శనలో ఎంపికైన కళాకారులకు సత్కారం
- ముద్రణ కళా ద్వైవార్షిక ప్రదర్శన విజేతలకు అభినందనలు
- గ్రామీణ కళాకారులకు ఆధునిక సాంకేతికతపై శిక్షణ అవసరం
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము


02




మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం



మొదటిపేజీ తరువాయి

## 2028 నాటికి పోలీసు ఖాళీలన్నీ భర్తీ చేస్తాం: సీఎం

**హైదరాబాద్, అక్టోబర్ 21 మన దునియా,**

: తెలంగాణ పోలీసు శాఖలో సిబ్బంది కొరతను పూర్తిగా అధిగమించేందుకు విడతలవారీగా నియామకాలు చేపట్టి 2028 నాటికి అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, సమాజ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు సిబ్బంది త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శాంతియుతమైన, సురక్షితమైన, అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేస్తూ వారికి హృదయపూర్వక నివాళులు అర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులు, పరిశ్రమలు, రహదారుల నిర్మాణం మాత్రమే సరిపోవని, ప్రజలు నిర్భయంగా జీవించగలిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పరిశ్రమలు రావాలన్నా, పెట్టుబడులు పెరగాలన్నా, సమాచార సాంకేతిక రంగం, పర్యాటకం విస్తరించాలన్నా శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉండాలని స్పష్టం చేశారు. అందుకే పోలీసు శాఖకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. 2025 అక్టోబరు నాటికి సుమారు 16 వేల మంది కానిస్టేబుళ్లు, ఎస్సైలను నియమించామని, 2026లో మరో ఐదు వేల ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చామని వెల్లడించారు. విడతలవారీగా నియామకాలు కొనసాగించి 2028 నాటికి సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ప్రత్యేకంగా ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ సహాయకులుగా నియమించి వారికి ఉపాధి అవకాశాలతో పాటు ఆత్మగౌరవాన్ని కల్పించామని వివరించారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు అందించే పరిహారాన్ని ప్రభుత్వం గణనీయంగా పెంచిందని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో కానిస్టేబుళ్లకు రూ.40 లక్షలుగా ఉన్న పరిహారాన్ని రూ.కోటికి పెంచామని, హెడ్ కానిస్టేబుళ్లు, సహాయ ఉపనిరీక్షకుల పరిహారాన్ని కూడా రూ.కోటికి పెంచామని చెప్పారు. ఎస్సైలకు రూ.1.25 కోట్లు, ఇన్‌స్పెక్టర్లకు రూ.1.25 కోట్లు, డీఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారులకు రూ.1.50 కోట్లు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రూ.2 కోట్ల వరకు పరిహారం అందించేలా మార్పులు చేసినట్లు వివరించారు. ఈ ఆర్థిక సహాయం కేవలం పరిహారం మాత్రమే కాదని, అమరవీరుల కుటుంబాల త్యాగాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవమని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు ఇంటి స్థలం, ఉచిత విద్య, వైద్య సహాయం అందిస్తున్నామని తెలిపారు. వైద్య విద్యలో ప్రత్యేక సీట్లు కల్పిస్తున్నామని, భద్రతా సంక్షేమ నిధి నుంచి రూ.16 లక్షలు, సంక్షేమ నిధి నుంచి మరో రూ.8 లక్షలు అందించే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న రూ.5 లక్షల పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

# ఆమ్మో..మల్లారెడ్డి.. మా.. మా!?

### 1986లో సింగపూర్‌లో..కహాని..!? మన మల్లారెడ్డి దగ్గర...రివాల్వర్ ఉందట!? మాజీ మంత్రి మల్లారెడ్డి కామెంట్స్ వైరల్!? దసరా వేళ ఆయుధపూజలో ఆసక్తికర వ్యాఖ్యలు!? సింగపూర్‌లో రూ.3 వేలకే కొనుగోలు చేశానన్న మల్లారెడ్డి! ఆత్మరక్షణ కోసమే.. 40 ఏళ్లుగా తన వద్దే ఉందని వెల్లడి!?

**మన దునియా,హైదరాబాద్: అక్టోబర్ 21**

దసరా పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. విజయదశమి సందర్భంగా బోయినపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఆయుధపూజ కార్యక్రమంలో రివాల్వర్‌ను చూపిస్తూ ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



**రూ.3 వేలకే కొనుగోలు.. చేసారంట!... ఏడికొంచి..!?**

తన వద్ద ఉన్న రివాల్వర్‌ను 1986లో సింగపూర్‌లో రూ.3 వేలకే కొనుగోలు చేశానని మల్లారెడ్డి తెలిపారు. అప్పట్లోనే దీనికి ఆల్ ఇండియా లైసెన్స్ పర్మిషన్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. సుమారు 40 ఏళ్లుగా ఆ రివాల్వర్ తన వద్దే ఉందని చెప్పారు.

**ఆత్మరక్షణ కోసమేనని వెల్లడి!**

రివాల్వర్‌ను తాను కేవలం ఆత్మరక్షణ కోసం మాత్రమే దగ్గర ఉంచుకున్నానని మల్లారెడ్డి స్పష్టం చేసినట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. దసరా సందర్భంగా ఆయుధపూజలో భాగంగా రివాల్వర్‌ను చూపించడం,



దాని పాత జ్ఞాపకాలను వెల్లడించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

**దసరా వేళ.. పాత జ్ఞాపకాలు వైరల్!**

ప్రతి ఏటా విజయదశమి సందర్భంగా ఆయుధపూజ నిర్వహించే సంప్రదాయంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఈసారి మల్లారెడ్డి చెప్పిన "1986 నుంచే నా దగ్గర రివాల్వర్ ఉంది" అనే వ్యాఖ్యే సోషల్ మీడియాలో ప్రధాన చర్చగా మారింది. మొత్తంగా.. దసరా ఆయుధపూజలో మల్లారెడ్డి రివాల్వర్ ప్రస్తావన రాజకీయ వర్గాల్లోనే కాకుండా సోషల్ మీడియాలోనూ ఆసక్తిని రేపుతోంది.

మొదటిపేజీ తరువాయి

# కళలు ప్రజలందరికీ చేరాలి: రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 21 మన దునియా,**

కళలు కేవలం ప్రదర్శనశాలలకే పరిమితం కాకుండా పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, బహిరంగ ప్రదేశాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు చేరాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో 65వ జాతీయ కళా ప్రదర్శనకు ఎంపికైన కళాకారులకు లలితకళా అకాడమీ పురస్కారాలను ప్రదానం చేశారు. అలాగే మూడో భారత ముద్రణ కళా ద్వైవార్షిక ప్రదర్శనలో ప్రధాన బహుమతులు సాధించిన విజేతలు, ప్రత్యేక ప్రశంసలు పొందిన కళాకారులను సత్కరించారు. కళలు ప్రజల జీవితాల్లో భాగం కావాలని, కళాకారుల సృజనాత్మకతకు విస్తృతమైన గుర్తింపు లభించాలని ఆమె ఆకాంక్షించారు. కళా ప్రదర్శనలు కొద్దిమందికే పరిమితం కాకుండా సమాజంలోని వివిధ వర్గాలకు అందుబాటులోకి రావడం ద్వారా కళల పట్ల ఆసక్తి, అవగాహన మరింత పెరుగుతాయని పేర్కొన్నారు.కళలు సమాజంలోని భావాలను, సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. కళాకారులు తమ సృజనాత్మకత ద్వారా ప్రజలకు కొత్త ఆలోచనలను పరిచయం చేస్తారని, కళా రంగం సమాజాన్ని అనుసంధానించే శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అందువల్ల కళలను ప్రదర్శనశాలల గోడల మధ్యనే ఉంచకుండా విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాలు, ఇతర సామాజిక వేదికలకు విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు చిన్న వయసు నుంచే కళలపై ఆసక్తి కలిగించేలా పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో కళా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కళాకారుల ప్రతిభను ప్రజలు నేరుగా చూసి ఆస్వాదించే అవకాశాలు పెరిగినప్పుడు కళలకు మరింత ఆదరణ లభిస్తుందని ఆమె పేర్కొన్నారు.

# అధికారుల సెలవులు.. అక్రమ కల్తీ కల్లుకు వరమా?

మొదటిపేజీ తరువాయి

**నాలుగు నెలలైనా పట్టు సాధించలేదా..?**

కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారులు, కొత్తగా వచ్చిన సిబ్బంది ప్రాంతంపై పూర్తి అవగాహన సాధించేందుకు కొంత సమయం అవసరశీ అవుతుందనేది వాస్తవమే. అయితే, నాలుగు నెలలు గడిచినా క్షేత్రస్థాయి పరిస్థితులపై పట్టు సాధించలేదన్న విమర్శలు వినిపిస్తే, అది శాఖ పనితీరు పై ప్రశ్నలు లేవనెత్తుతుంది. మనుషులు కొత్తవారు కావచ్చు.. ప్రాంతం కొత్తది కావచ్చు కానీ విధులు, నిబంధనలు, తనిఖీల విధానం మాత్రం కొత్తవి కావు. అక్రమ విక్రయాలను అరికట్టడం, లైసెన్సుల నిబంధనలు అమలయ్యేలా చూడటం, అనుమానాస్పద కల్లు నమూనాలను పరీక్షలకు పంపించడం వంటి బాధ్యతలు యథావిధిగా కొనసాగాల్సిందే.

**పండుగ సందడి, తనిఖీలకు పరీక్ష..**

దసరా వేళ కల్లు విక్రయాలు పెరిగే అవకాశం ఉన్నందున ఆబ్కారీ శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుంది. పండుగ రోజుల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో కల్లు కాంపౌండ్లను సందర్శించే అవకాశం ఉండటంతో నాణ్యత, విక్రయాల నియంత్రణ, నిబంధనల అమలుపై ప్రత్యేక నిఘా అవసరం. ఈ సమయంలో అధికారులు అందుబాటులో లేకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎవరు చేశారు? క్షేత్రస్థాయి తనిఖీలకు ఏ అధికారులను నియమించారు? అనుమానా స్పద విక్రయాలపై ఫిర్యాదులు వస్తే స్పందించే వ్యవస్థ ఉందా? అన్న ప్రశ్నలకు శాఖ సమాధానం చెప్పాల్సి ఉంది.

**కల్లు కాంపౌండ్లలో తనిఖీలు ఎక్కడ..?**

కల్లు కాంపౌండ్లకు సరఫరా అవుతున్న కల్లు పరిమాణం ఎంత? విక్రయాలు ఎంత మేర జరుగుతున్నాయి? సరఫరా, నిల్వలు, విక్రయాల రికార్డులు నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తున్నారా? అన్న అంశాలపై అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. ముఖ్యంగా అనుమానాస్పద కాంపౌం డ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి నమూనాలు సేకరించాలి. అవసరమైన చోట్ల శాస్త్రీయ పరీక్షలు నిర్వహించి, ఫలితాల పండుగ ఆధారంగా చర్యలు తీసుకోవాలి. కేవలం రికార్డుల పరిశీలనకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను గుర్తించడం అత్యంత ముఖ్యం.

**డైజోఫామ్ ఆరోపణలు, శాంపిళ్ల పరీక్షలే కీలకం..!**

కల్తీ కల్లు తయారీ లేదా విక్రయాల్లో డైజోఫామ్ వినియోగం జరుగుతోందన్న ఆరోపణలు తీవ్రంగా పరిగణించాల్సినవే. అయితే, ఏ పదార్థం కలిపారు? ఏ కాంపౌండ్లో కల్తీ జరిగింది? అన్న విషయాలు ప్రయోగశాల పరీక్షలు, అధికారిక విచారణ ద్వారా నిర్ధారించాల్సి ఉంటుంది. అనుమానిత కల్లు నమూనాలను సక్రమంగా సేకరించి, వాటి వివరాలను నమోదు చేసి, పరీక్షల ఫలితాలను ప్రజలకు వెల్లడించడం ద్వారా వాస్తవాలను స్పష్టం చేయవచ్చు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.

**సెలవులు వ్యక్తిగతం, విధుల కొనసాగింపు శాఖ బాధ్యత..!**

అధికారులు సెలవులు తీసుకోవడం సహజమే. కానీ కీలకమైన పండుగ సమయంలో ప్రజారోగ్యం, అక్రమ విక్ర యాల నియంత్రణ వంటి అంశాల్లో పర్యవేక్షణకు అంతరాయం కలగకూడదు. జిల్లా స్థాయి అధికారులు అందుబాటు లో లేని సమయంలో బాధ్యతలు చేపట్టే అధికారుల వివరాలు, ఫిర్యాదుల స్వీకరణ విధానం, తనిఖీల ప్రణాళిక స్పష్టంగా ఉండాలి. అధికారులు సెలవులో ఉన్నారనే కారణ ంతో అక్రమాలకు అవకాశం కలగకూడదు. పర్యవేక్షణలో లోపాలున్నాయన్న విమర్శలకు శాఖ తన చర్యలతో సమాధానం చెప్పాలి.

**జిల్లా అధికారుల స్పందన ఏది..?**

నిజామాబాద్ జిల్లాలో కల్తీ కల్లు విక్రయాలపై వస్తున్న ఆరో పణల నేపథ్యంలో ఆబ్కారీ శాఖ ఉన్నతాధికారులు స్పందిం చాల్సిన అవసరం ఉంది. సంబంధిత కాంపౌండ్లలో తనిఖీలు నిర్వహించారా? శాంపిళ్లు సేకరించారా? డైజోఫామ్ వినియోగంపై ఏవైనా పరీక్షలు చేపట్టారా? సెలవులో ఉన్న అధికారుల స్థానంలో బాధ్యతలు ఎవరు నిర్వహిస్తున్నారు? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలి. ఆరోపణల్లో వాస్తవం లేకపోతే దానిని కూడా అధికారికంగా వెల్లడించాలి.ప్రజారోగ్యమే ప్రథమ ప్రాధాన్యం...

సంబరాల పేరుతో ప్రజల ఆరోగ్యానికి ముప్పుఅధికారుల సెలవులు...అబ్కార్ట్ శాఖ అక్రమ కలి కల్లుకు వరమా?నిజామాబాద్ ఆధ్యా పర్యవేక్షణపై ప్రశ్నలుపండు వంటి ముర్తి ముత్తు. ఆప్మాను ఆడి వైపు చూశాడు.వాటిల్లే పరిస్థితులు ఏర్పడకూడదు. కల్తీ కల్లు విక్రయాలపై వస్తున్న ఆరోపణలను తేలికగా తీసుకోకుండా, పారదర్శక మైన విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలి. తనిఖీలు, నమూనాల పరీక్షలు, బాధ్యులపై చర్యలు, ప్రజల కు అవగాహన కల్పించడం వంటి చర్యలతోనే ప్రజల్లో నమ్మ కం పెరుగుతుంది, నిజామాబాద్ ఆబ్కారీ శాఖ ఇప్పటికైనా స్పందించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను బలోపేతం చేస్తుందా? లేక ఆరోపణలకు సమాధానం లేకుండానే పండుగ రోజులు గడిచిపోతాయా? అన్నది వేచి చూడాలి.

**ఇంట్లో మద్యం విక్రయాలపై చర్యలు.. బహిరంగంగా కల్తీ విక్రయాలపై మౌనం ఎందుకు..?**

ఒక ఇంట్లో అక్రమంగా విదేశీ మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో అధికారులు దాడులు నిర్వహించి, ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం అభినందనీయ పరిణామం. అక్రమ మద్యం విక్రయాలపై సమాచారం సేక రించి చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యతాయుత పని తీరుకు నిదర్శనం. అయితే, బహిరంగంగా బెల్టు షాపుల్లో, కల్లు కాంపౌండ్లలో డైజోఫామ్ కలిపిన కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, వాటిపై కూడా అధికారులు అదే స్థాయిలో దృష్టి సారించా లనే డిమాండ్లు వ్యక్తశీ అవుతున్నాయి. ఒక ఇంట్లో మద్యం విక్రయాలపై చర్యలు తీసుకుంటున్న అధికారులు, బహిరం గంగా జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న కల్తీ విక్రయా లపై ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికార పార్టీ అండదండలతోనే కొందరు యథేచ్ఛగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తు న్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవాలను నిగ్గుతేల్చి, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా సంబంధిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# వైభవంగా సింగరేణి మైదానంలో దసరా వేడుకలు





**మన దునియా, అక్టోబర్21,మంచిర్యాల జిల్లా**

సింగరేణి యాజమాన్యం మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి హైస్కూల్ మైదానంలో దసరా ఉత్సవాలను ఎంతో వైభవంగా, ఐక్యతా శోభతో నిర్వహించారు.?ఈ వేడుకలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి, శ్రీమతి సరోజా వివేక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ , మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ముందుగా వారు వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దుర్గామాత విగ్రహాన్ని పల్లకిలో వెంకటేశ్వర ఆలయం నుండి మైదానములోకి ఊరేగింపుగా మైదానంలోని సప్త వ్యసనాల విగ్రహం వద్ద పూజలు నిర్వహించి, మైదానంలో ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.?ఈ సందర్భంగా ముఖ్య అతిథులు గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...?దసరా పండుగ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది చెడుపై మంచి సాధించిన విజయానికి సమాజంలో ఐక్యతకు ప్రతీక. మానవాళిలో ఉన్న సప్త వ్యసనాలు అనే రాక్షస ప్రవృత్తులను అంతం చేసి, ధర్మాన్ని, సన్మార్గాన్ని అనుసరించాలనే గొప్ప సందేశాన్ని ఈ ఉత్సవాలు మనకు అందిస్తాయి.?సింగరేణి యాజమాన్యం మందమర్రి ఏరియాలో ఈ పండుగను ఇంత గొప్పగా నిర్వహించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ని అభినందించారు. కంటికి ఇంపుగా నిలిచే రంగురంగుల బాణసంచా కాల్పులు, సప్త వ్యసనాల రాక్షస దహనం మరియు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ శోభను మరింత పెంచాయని కొనియాడారు.మంచిర్యాల జిల్లా కలెక్టర్ మరియు ఏఐటియుసి అధ్యక్షులు సీతారామయ్య మాట్లాడుతూ ?వేలాదిగా తరలివచ్చిన సింగరేణి ఉద్యోగులు, అధికారులు, మందమర్రి ఏరియా ప్రజలు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు,?భేదాభిప్రాయాలు లేని ఐక్యత: చిన్న, పెద్ద, హోదా అనే తారతమ్యాలు లేకుండా, చిన్నారులతో సహా కుటుంబ సమేతంగా ప్రజలందరూ కలిసికట్టుగా ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.?సంస్కృతి–సాంప్రదాయాల పరిరక్షణ: సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా, కార్మికులు మరియు స్థానిక ప్రజల సంక్షేమం, సంస్కృతి–సాంప్రదాయాల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి, అలాగే రంగురంగుల కాంతులను విరజిమ్ముతు, నాగసర్పం, దుబ్బ రాకెట్లు, మల్లె సంజరి, సూర్యచక్రం, గజ స్థంభం, జువ్వలదడి, గన్ రాకెట్, ఆకాశ దీపాలు సప్త వ్యసనాల రాక్షసుని దాహనము ప్రజల్ని ఎంతగానో అలరించాయి, ప్రజల కేరింత మధ్యలో కార్యక్రమం ఘనంగా జరగడం ఎంతో వన్నెను తెచ్చిందని అన్నారు.మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ దసరా ఉత్సవాలను తిలకించడానికి సింగరేణి ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు, ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వారి కుటుంబ సభ్యులు ఇన్ని వేల మంది రావడం ఎంతో సంతోషంగా ఉందని అందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ , ఈ సందర్భంలో అందరికీ ఒక విజ్ఞప్తి ఈ సంవత్సరం ప్రపంచంలో ఎల్ నినో పకృతి ప్రభావం వలన ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక వచ్చే సంవత్సరం వరకు మంచినీటి కరువు ఉంటుంది అలాగే ఎండలు ఎక్కువగా ఉండటం వలన కరెంటు కష్టాలు కూడా మొదలవుతాయి కాబట్టి అందరూ కూడా నీటిని, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని ఎల్ నినో ప్రభావం కు బాధ్యులు కాకుండా ఉండాలని సూచించారు. మరొకసారి ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ, ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి పనిచేసిన డిపార్ట్ మెంట్ల వారందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ వేడుకల్లో ఎస్ ఓ టు జి ఎం,జి ఎల్. ప్రసాద్ , మందమర్రి జడ్జ్ శ్రీమతి నిరోషా , ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ , సీఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్ , డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సింగరేణి ఉన్నత అధికారులు, డి వై పి యంలు, సీనియర్ పి ఓ లు, గనుల సంక్షేమ అధికారులు, యూనియన్ ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోదీ

**మన దునియా,న్యూఢిల్లీ, అక్టోబర్ 21:**



దేశ రాజధాని ఢిల్లీలో విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. తూర్పు ఢిల్లీలోని ఐపీ ఎక్స్‌టెన్షన్‌లో డీడీఏ ఉత్సవ్ గ్రౌండ్ వద్ద శ్రీ రామలీలా కమిటీ ఇందప్రస్థ నిర్వహించిన వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాముడు, సీతమ్మ, హనుమంతుడికి నమస్కరించి దేశ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా ప్రధాని మోదీ సంప్రదాయబద్ధంగా బాణం సంధించి రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్నారు. రావణుడు,ట కుంభకర్ణుడు, మేఘనాథుడి దిష్టిబొమ్మల దహనంతో అక్కడి వాతావరణం సందడిగా మారింది. పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ వేడుకలకు హాజరయ్యారు.

**రామరాజ్యం అంటే ప్రజా సంక్షేమం**

ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. విజయదశమి చెడుపై మంచి, అసత్యంపై సత్యం, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. శ్రీరాముడి జీవితం ప్రతి ఒక్కరికీ సత్యం, ధర్మం, కరుణ, ప్రేమ, సోదరభావం వంటి విలువలను నేర్పుతుందని అన్నారు. రామరాజ్యం అంటే వివక్షకు తావులేని పాలన, న్యాయానికి ప్రాధాన్యం, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థ అని వివరించారు. అధికారంలో ఉండటం అంటే ప్రజలను పాలించడం మాత్రమే కాదని, ప్రజలకు సేవ చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. పేదలు, అణగారిన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.

**దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక రామలీల**

భారతదేశంలో గ్రామగ్రామాన, నగరనగరాన నిర్వహించే రామలీల కార్యక్రమాలు శ్రీరాముడి ఆదర్శాలను తరతరాలకు అందిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, మానవత్వం మార్గంలో నడిచినప్పుడు చివరికి విజయం మనదేనని సందేశమిచ్చారు.రాముడి ఆదర్శాలను జీవితంలో ఆచరిస్తూ, దేశ ఐక్యతను కాపాడాలని, సమాజంలో సద్భావనను పెంపొందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచాయి.ముఖ్యాంశం: ఢిల్లీలో జరిగిన విజయదశమి వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొని రావణ దహనం చేశారు. రామరాజ్యం, ప్రజా సంక్షేమం, సత్యం, ధర్మం, జాతీయ ఐక్యతపై ప్రసంగించారు.

# భూపాలపల్లిలో ఘనంగా పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం

## అమరవీరులకు ఘన నివాళులు.. స్మృతి పరేడ్, రక్తదాన శిబిరం నిర్వహణ

**మన దునియా,భూపాలపల్లి జిల్లా:అక్టోబర్ 19**

భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్మృతి పరేడ్ నిర్వహించి, ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారి నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 155 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ నరేష్ కుమార్ చదివి వినిపించారు. అనంతరం అమరవీరులకు గౌరవ వందనం సమర్పించి, పుష్పాంజలి ఘటించారు.

**అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం -- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.**

ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు మాట్లాడుతూ, దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది మరింత నిబద్ధతతో ప్రజలకు సేవలందించాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**పోలీసుల సేవలు సమాజానికి ఎంతో కీలకం -- కలెక్టర్ రాహుల్ శర్మ**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గారు మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని అన్నారు. దేశం, సమాజం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని పేర్కొన్నారు.

**ప్రజల భద్రత కోసం పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి -- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

**అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది**

కార్యక్రమానికి హాజరైన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**రక్తదాన శిబిరం ప్రారంభం**

అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపిఎస్ ప్రారంభించారు. అమరవీరుల సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పోలీసులు ముందుండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, రెహమాన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీస్ సంఘం అధ్యక్షుడు నరేష్, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన సేవా మార్గంలో నడుస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని పోలీస్ అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





RNI Number TELTEL/2023/85680
మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 22, 2026

# దసరా వేడుకల్లో ఏకే-47తో కాల్పులు..!

## శస్త్రపూజ అనంతరం గాల్లోకి ఫైరింగ్ చేసిన మహిళా ఎస్పీ.. వీడియో వైరల్!

**మన దునియా,ఛత్తీస్‌గఢ్:అక్టోబర్ 21**

విజయదశమి సందర్భంగా ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లా పోలీస్ లైన్స్‌లో నిర్వహించిన శస్త్రపూజ కార్యక్రమం చర్చనీయాంశంగా మారింది.జిల్లా ఎస్పీ అంకితా శర్మ సంప్రదాయబద్ధంగా శస్త్రపూజ నిర్వహించిన అనంతరం ఏకే-47 రైఫిల్‌తో గాల్లోకి కాల్పులు జరిపారు.పోలీసులు వినియోగించే ఆయుధాలు, వాహనాలకు పూజలు నిర్వహించిన అనంతరం ఆమె రైఫిల్‌తో పలుమార్లు ఫైరింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయుధాన్ని తనిఖీ చేసి, అనంతరం దాన్ని భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దసరా వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# బౌద్ధ ధర్మంతోనే ప్రపంచ శాంతి

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య

**మన దునియా,హనుమకొండ జిల్లా:అక్టోబర్ 21**

స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవీయ విలువలు కలిగిన బౌద్ధ ధర్మం పాటించడం వల్లనే ప్రపంచ శాంతి నెలకొంటుందని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుపాక ఎల్లయ్య అన్నారు. అశోక విజయ దశమి పురస్కరించుకొని మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ లోని బౌద్ధ ఆరామం వద్ద జరిగిన అశోక విజయ దశమి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో అమితమైన కోరికల ద్వారా మనుషులకు దుఃఖం సంభవిస్తుందని దుఃఖ నివారణకు అమితమైన కోరికలు తగ్గించుకోవడంతో పాటు మానవీయ విలువలతో, కరుణతో సాటి మనుషులను సమానత్వంగా చూసిన నాడే మానవ సమాజం మనుగడ సాధిస్తుందని మూడు వేల ఏండ్ల క్రితమే గౌతమ బుద్ధుడు బోధించాడని, బౌద్ధ ధర్మాన్ని పాటిస్తున్న చాలా దేశాలు శాంతియుత జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. బౌద్ధం పుట్టిన భారత ఉప ఖండంలో బౌద్ధ ధర్మాన్ని, వాస్తవాలను నాశనం చేసి మనుధర్మ పాలన కొనసాగుతుందని అందువల్లనే సకల అసమానతలతో, కులాల కుళ్లుతో, మత ఘర్షణలతో భారత సమాజం నష్ట పోతుందని అన్నారు. మానవీయ విలువలకు ప్రతి రూపమైన బౌద్ధ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించి పాటించిన నాడు దేశంలో సమసమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

**సత్యాన్ని దాచి దసరా పండుగ**

**ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

కళింగ యుద్ధంలో విజయం సాధించిన అశోకుడు ఆ యుద్ధ సమయంలో పారిన నెత్తురు, తెగిన నరఖాంటాలను చూసి చలించి పోయి తీవ్ర ఆవేదనతో ఉన్న తనను తన సహచరి బౌద్ధ భిక్షువు వద్దకు తీసుకెళ్లిందని, ఆ బౌద్ధ భిక్షువు చేసిన బౌద్ధ ధర్మ బోధన, అహింస, కరుణ ద్వారానే శాంతిని నెలకొల్పవచ్చని, బౌద్ధ ధర్మాన్ని పాటించడం ద్వారానే స్వేచ్ఛ, సమానత్వం నెలకొంటుందని జ్ఞానోదయం చెందిన అశోకుడు దశమి నాడు తన ఆయుధాన్ని వదలి ఆరోజు నిజమైన విజయంగా ప్రకటించుకున్నాడని ఆనాటి నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో దశమి నాడు విజయ దశమి జరుపుకోవడం భారత ఉపఖండంలో కొనసాగుతుందని సాయిని నరేందర్ అన్నారు. విలువలకు, శాంతికి, కరుణకు ప్రతిరూపమైన విజయ దశమి పండుగను ప్రజల నుండి దూరం చేయడానికే భారత దేశానికి వలస వచ్చిన ఆర్య బాపండ్లు అదే దశమి రోజు దసరా పండుగను తీసుకొచ్చి ప్రజల చేత తప్పుడు పండుగను చేయిస్తున్నారని అన్నారు.

యుద్ధం ద్వారా శాంతి రాదని, యుద్ధం ద్వారా విజయం సిద్ధించదని, శాంతి ద్వారా, ప్రేమ, ఆప్యాయతల ద్వారా, స్నేహం, సమానత్వం, సౌభ్రాతృత్వం ద్వారానే శాంతిని నెలకొల్పొగలగుతామని అశోకుడు బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన రోజు నిజమైన విజయ దశమని, అదే దశమి రోజున అక్టోబర్ 14, 1956 నాడు నాగపూర్ లోని దీక్ష భూమిలో ఆరు లక్షల మందితో అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని అన్నారు. ఆ బౌద్ధ ధర్మంలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతుత్వాన్ని మన రాజ్యాంగంలో కూడా పొందుపరచారని అన్నారు.

కానీ గత 3 వేల ఏండ్ల క్రితం భారత దేశంలో చొరబడిన ఆర్య బాపండ్లు పుక్కిటి పురాణాలు, కట్టు కథల పండుగలను మన ముందుకు తెచ్చి మన పూర్వీకులను చంపిన రోజునే మన చేత పండుగలను చేపిస్తున్నారు. అసలైన చరిత్ర కనుమరుగు చేయడానికే ఇలాంటి పండుగలను మన ముందుకు తెచ్చారనే సత్యాన్ని మనం తెలుసుకోవాలనేదే నా భావనని అన్నారు. దుర్గాదేవి మహిషాసురుడిని చంపిన రోజు, రావణాసురుడిని వధించే రామాయణం, మహాభారతంలోని పాండవులు, జమ్మి చెట్టు, ఆయుధాలు ఇవన్నీ ఒక దానికి ఒకటి సంబంధం లేని వివిధ కాలాలకు చెందిన పుక్కిటి పురాణాలని అన్నారు. ఆయుధ పూజ చేసి ఆయుధంతో సాటి మనుషులను సంహరిద్దామా శాంతి పూజ చేసి మనుషులను ప్రేమిద్దామా ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. అశోకుడిని, బౌద్ధ ధర్మాన్ని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లి సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకురాలు జన్ను పద్మ, మాదిగ జాంబవ జాగృతి సంగం నాయకులు బొల్లె సాంబయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుట్ల రవీందర్, ఉపాధ్యక్షులు ఎర్ర శోభన్ బాబు, ప్రధాన కార్యదర్శి బంగారు బాబు, డి ఎస్ పి నాయకులు మేకల సుమన్, సురేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బూజు గుండ్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మంత్రి చాణిక్య, వివిధ సంఘాల నాయకులు బీరం రాము, దేవరాజుగట్టు శ్రీనివాస్, భరత్, మాయవతి, ప్రసాద్, ప్రకాష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

# బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడే ఛాన్స్

## ఎన్ నినో దరిద్రం పోనుందా..!

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 21**

ఎల్ నినో కరువుతో తెలుగు రాష్ట్రాల్లో నీటి కష్టాలు వచ్చాయి. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. రాబోయే రోజుల్లో బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది.ఈ తుఫాన్ ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో తీరం దాటవచ్చని.. ఇదే జరిగితే భారీ వర్షాలతో నీటి కష్టాలు తీరతాయని అంచనా వేస్తోంది వాతావరణ శాఖ.ప్రస్తుతం అంటే.. 2026, అక్టోబర్ 21వ తేదీ నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి సమీపంలో.. నైరుతి బంగాళాఖాతంలో.. సముద్ర మట్టానికి ఐదు కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుంది. ఈ ఉపరితల ద్రోణి ప్రభావంతో అక్టోబర్ 24 లేదా 25 తేదీల్లో అండమాన్ ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.అక్టోబర్ 27వ తేదీ నాటికి అండమాన్ దగ్గర ఏర్పడే అల్పపీడనం బలపడి.. వాయుగుండంగా మారి మధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని.. అక్టోబర్ 30వ తేదీ నాటికి ఇది తుఫాన్ గా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనాలు వివరిస్తున్నాయి. అక్టోబర్ 30వ తేదీ నాటికి తుఫాన్ గా మారి.. ఇది కోస్తా ఆంధ్ర నుంచి దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటొచ్చని అంచనా వేస్తుంది వాతావరణ శాఖ. ఇదే జరిగితే ఏపీలోని కోస్తా జిల్లాలు, తెలంగాణలో భారీ వర్షాలు పడతాయని.. ఎల్ నినో కరువు నుంచి తెలుగు రాష్ట్రాలు బయటపడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు వాతావరణ శాఖ నిపుణులు. ప్రస్తుతం ఉపరితల ఆవర్తనంగా ఉన్న ఇది తుఫాన్ గా మారే అవకాశం ఉందా లేదా.. దీని ప్రభావం ఎంత వరకు ఉంటుంది అనేది ఒకటి, రెండు రోజుల్లో స్పష్టత వస్తుందని వాతావరణ శాఖ క్లారిటీ ఇస్తుంది.




# ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి, విద్యుత్ కొరతకు అవకాశం!

## నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**మన దునియా,హనుమకొండ జిల్లా:అక్టోబర్ 21**

హనుమకొండ: ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా నీటి ఎద్దడి, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. నీరు, విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపు చర్యలు పాటించాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.ఎల్‌నినో ప్రభావం ఒక రాష్ట్రానికో, దేశానికో పరిమితం కాదని, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నీటి వనరుల సంరక్షణతో పాటు విద్యుత్ వినియోగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరా కోసం అవసరమైన నిధులు కేటాయిస్తూ చర్యలు చేపడుతోందని తెలిపారు. అయినప్పటికీ ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా విద్యుత్ సరఫరాపై ప్రభావం పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా అధిగమించాలంటే ప్రజల్లో అవగాహన పెరగాలని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు నీటి వనరులను అందించేందుకు ప్రతి ఒక్కరూ నేటి నుంచే పొదుపు చర్యలు పాటించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.



# నేడు సుప్రీంకోర్టులో వైసీపీ పిటిషన్‌పై విచారణ

**మన దునియా,న్యూఢిల్లీ:అక్టోబర్ 21**

ఏపీలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియను అడ్డుకుంటున్నారని, నామినేషన్ దాఖలుకు గడువు పెంచాలని వైసీపీ కోరింది. నామినేషన్ కేంద్రాల వద్ద ప్రక్రియను వీడియోగ్రఫీ చేయాలని మరియు ఏకగ్రీవ ఎన్నికలపై స్టే విధించాలని విజ్ఞప్తి చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించనుంది. అర్బన్ లోకల్ బాడీ ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయని వైసీపీ ఆరోపిస్తూ ఈ పిటిషన్ వేసింది.



# తొమ్మిది రోజులు అమ్మవారి ప్రత్యేక పూజలు అందుకున్న

## లడ్డును 2.616 రూపాయలకు దక్కించుకున్న గైని పద్మ సుధాకర్

**కామారెడ్డి జిల్లా మన దునియా:**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామంలో హిందూ విరాట్ యూత్ ఆధ్వర్యంలో 20 వార్షికోత్సవం సందర్భంగా దుర్గామాతకు వేద పురోహితుడు ప్రభు ఆధ్వర్యంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలతో పాటు మాలాధారణ కంకణదారులతో ప్రత్యేక గణపతి పూజ నవగ్రహ పూజ పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కౌమారీ పూజలు. ప్రత్యేక దీపాలంకరణ. లక్ష్మి సమేత సామూజిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. దుర్గామాత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారి ప్రత్యేక పూజలు అందుకున్న. లడ్డును 2.600 రూపాయలకు దక్కించుకున్న గైని పద్మ సుధాకర్. వారి కుటుంబానికి దుర్గామాత ఆశీస్సులు ఉండాలని లడ్డును ప్రధానం చేసిన భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ హిందూ విరాట్ యూత్ క్యాషియర్ సుంకరి వేణుగోపాల్. లడ్డు ప్రధానం చేశారు అంతేకాకుండా తొమ్మిది అవతారాలతో దుర్గమ్మ తల్లి తొమ్మిది చీరాలను వేలం వెయ్యడం జరిగింది 1. చీర సుంకరి లక్ష్మీ నందం -8516. 2.చీర సుంకరిలత రాజయ్య -1516. 3. చీర- సుంకరి సాయవ్వ మల్లయ్య -1516. 4 .చీర గైని శాంత లక్ష్మణ్-1116. 5.చీర గైని రాధా శ్రీనివాస్ 3116. 6. చీర సుంకరి కళ్యాణి లింగం -2616. 7 చీర సుంకరి లలిత పెద్ద లింగం -3116.8వ. చీర సుంకరి సుగుణ రమేష్-2816. 9వ చీర గైని భారతి సాయిలు-3816. 1వసేపు సుంకర స్వప్న రాజు 1516. 2సేపు గైని వనమాల భాస్కర్ 1116.3సేపు సుంకరి లత రాజయ్య- 616. 4సేపు గైని అమల సూర్య ప్రకాష్ 616.5సేపు సుంకరి సుదీప్న రవికుమార్ 516. 6సేపు సుంకర్ గౌతమి కోటేశ్వర్516. 7వ సేపు గైని వనమాల భాస్కర్ 516. 8వ సేపు గైని శాంత లక్ష్మణ్ 516. 9సేపు సుంకరి నవనీత వేణుగోపాల్ 516. 10వ సేపు సుంకరి లక్ష్మి నర్సింలు 516.1వ దానిమ్మ గైని సావిత్రి శంకర్ 516. 2దానిమ్మ గైని జనవ్వ 516. 3 దానిమ్మ సుంకరి భూమవ్వ 516. 4 దానిమ్మ గైని అనసూయ రమేష్ 516. వేలంలో లడ్డు చీర దానిమ్మ వంటి దక్కించుకున్నారు వారికి వారి కుటుంబానికి దుర్గామాత ఆశీస్సులు ఉండాలని హిందు విరాట్ యూత్ సభ్యులు కోరుకున్నారు ఈ కార్యక్రమంలో హిందూ విరాట్ యూత్ అధ్యక్షులు గైని రాజేందర్. ఉపాధ్యక్షులు సుంకరి నవీన్ గైని శేఖర్. క్యాషియర్ సుంకరి వేణుగోపాల్. డీజే నిర్వాకుడు గైని రిశ్వంత్( బన్నీ) ప్రధాన కార్యదర్శి గైని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# దసరా వేళ తెలంగాణలో దుమ్మురేపిన లిక్కర్ సేల్స్

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 21**

తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగ సందర్భంగా మద్యం అమ్మకాలు భారీగా నమోదయ్యాయి. పండుగకు ముందు నాలుగు రోజుల్లోనే మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ లెక్కలు రాష్ట్రంలో మద్యం వినియోగం పెరుగుదలను, తద్వారా ప్రభుత్వానికి గణనీయమైన ఆదాయాన్ని సూచిస్తున్నాయి. ముఖ్యంగా దసరా పండుగకు ముందురోజు, అక్టోబర్ 19న, మద్యం అమ్మకాలు అత్యధిక స్థాయికి చేరుకున్నాయి. ఆ ఒక్క రోజులోనే ఏకంగా రూ.303 కోట్ల 40 లక్షల విలువైన మద్యం అమ్ముడుపోయింది. పండుగకు ముందు ఈ అమ్మకాలు పెరగడం సాధారణంగా జరిగే పరిణామమే అయినప్పటికీ, ఈసారి నమోదైన సంఖ్యలు గత రికార్డులను అధిగమించాయి. అమ్మకాల వివరాలను పరిశీలిస్తే, అక్టోబర్ 14న రూ.102 కోట్ల 17 లక్షల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అక్టోబర్ 15న మద్యం డిపోలకు సెలవు కావడంతో అమ్మకాలు నమోదు కాలేదు. తిరిగి అక్టోబర్ 16న రూ.126 కోట్ల 32 లక్షలు, అక్టోబర్ 17న రూ.223 కోట్ల 25 లక్షల విలువైన మద్యం అమ్ముడైంది. అక్టోబర్ 18న ఆదివారం సెలవు కావడంతో అమ్మకాలు తగ్గగా, అక్టోబర్ 19న అత్యధికంగా రూ.303 కోట్ల 40 లక్షల విక్రయాలు జరిగాయి. ఈ నాలుగు పనిదినాల్లో మొత్తం రూ.755 కోట్ల 14 లక్షల అమ్మకాలు నమోదయ్యాయి.విక్రయించిన మద్యం రకాలలో, ఈ నాలుగు రోజుల్లో 6,83,000 కేసుల హార్డ్ లిక్కర్ అమ్ముడైంది. బీరు విక్రయాలు మరింత ఎక్కువగా, 10,44,000 కేసులకు చేరుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సాధారణంగానే బీరు వినియోగం అధికంగా ఉంటుందని ఈ గణాంకాలు మరోసారి ధృవీకరించాయి. అక్టోబర్ 19 వరకు మొత్తం అక్టోబర్



నెలలో రూ.2,055 కోట్ల విలువైన మద్యం అమ్ముడైంది. గత నెలలతో పోలిస్తే, సెప్టెంబర్ నెలలో రూ.3,209 కోట్లు, ఆగస్టు నెలలో రూ.3,482 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. దసరా పండుగ కారణంగా అక్టోబర్ నెలలో కూడా అమ్మకాలు భారీగానే నమోదయ్యే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గత దసరా పండుగతో పోలిస్తే ఈసారి అమ్మకాలు పెరిగాయి. గత దసరా సమయంలో నాలుగు రోజుల్లో రూ.698 కోట్ల విలువైన మద్యం అమ్ముడవగా, ఈసారి రూ.755 కోట్ల 14 లక్షలకు చేరుకోవడం గణనీయమైన వృద్ధిని సూచిస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,620 వైన్ షాపులు, సుమారు 1,200 బార్ అండ్ రెస్టారెంట్లు, పబ్బులు, క్లబ్బుల ద్వారా ఈ మద్యం విక్రయాలు జరుగుతాయి. ఈ మద్యం మొత్తం తెలంగాణలో ఉన్న 17 మద్యం డిపోల నుంచి సరఫరా అవుతుంది. ఎక్సైజ్ శాఖ ద్వారా లభించే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమైన వనరులలో ఒకటి. సంక్షేమ కార్యక్రమాలకు, ఇతర ప్రభుత్వ ప్రయోజిత పథకాలకు నిధులు సమకూర్చడంలో మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం కీలక పాత్ర పోషిస్తుంది. రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ తర్వాత అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే శాఖగా ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ నిలుస్తుంది. ఈ కారణంగానే ప్రభుత్వాలు మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుంటాయి. ఈ పండుగ సీజన్ అమ్మకాలు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చినట్లు తెలుస్తోంది.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన పేట సీఐ పి.రమేష్

**మన దునియా (ఉమ్మడి గుంటూరు జిల్లా)**

చిలకలూరిపేట:పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ పి. రమేష్ పోలీసు అమరవీరుల చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకై తమ సర్వస్వాన్ని ధారపోసిన అమర జవాన్ల త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి అంకితభావాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొని రెండు నిమిషాలు మౌనం పాటించి అమరుల సేవలను స్మరించుకున్నారు.







# గీతవృత్తిపై వేలాడుతున్న కత్తి..!



రంగంలోకి ఎక్సైజ్, పోలీస్, ఎన్ఫోర్స్మెంట్ టీమ్లు

తాజాగా ఈగల్ సహా గ్రేహౌండ్స్ బలగాలు

కల్లు విక్రయాలపై తీవ్ర ప్రభావం

కుట్రతోనే దాడులు అంటున్న గౌడ సంఘాలు

రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి గౌడ్ల సన్నాహాలు

. పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ వద్దకు వెళ్లేందుకు సిద్ధం మహేష్



గౌడ్ సొంత జిల్లాలో తీవ్ర ప్రభావం

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా :, ,**

**మన దునియా ప్రతినిధి:**

కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కల్లు గీత వృత్తి ప్రమాదంలో పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ రవాణా, వాడకం, ఆహార పదార్థాల కల్తీ పై ప్రత్యేక దృష్టిసారించిన విషయం తెలిసిందే. ఈ మేరకు నార్కోటిక్స్ టీమ్లతో పాటు గ్రేహౌండ్ రంగాలను రంగం లోకి దింపిన ప్రభుత్వం చివరికి కల్లు విక్రయాలపై సైతం దృష్టి సారించింది. కల్లులో కలిపే రసాయనాలు ప్రమాదకరమైనవి అంటూ వాటిని విక్రయించే ముఠాలపై దాడులు సాగిస్తోంది. ఈ మేరకు రసాయనాల విక్రేతల, వరకే కాకుండా కల్లు ముస్తాదారుల వరకు కేసుల, నమోదు సాగుతోంది. నిజానికి రాష్ట్ర రాజధానిలో/డ్రగ్స్ వినియోగం విద్యాసంస్థలు, చివరికి /పాఠశాలలు వరకు వెళ్లిందని ప్రభుత్వం గుర్తించింది. పెరిగిన పబ్ కల్చర్ కారణంగా డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగిందన్న వాదన బలంగా ఉంది. దీంతో డ్రగ్స్ అంశంలో రాష్ట్ర పోలీసుశాఖ ప్రత్యేక విభాగం కొనసాగిస్తూ ఈగల్ టీమ్ లను ఏర్పాటు చేసింది. మరోవైపు నక్సల్స్ ఏరివేత కోసం వినియోగించిన గ్రేహౌండ్ బలగాలను సైతం రంగంలోకి దింపడంతో పరిస్థితులు మరింతగా మారిపోయాయి. నిజానికి గత కొన్నేళ్లుగా కల్లు విక్రయాలను నియంత్రించే దిశగా కార్యాచరణ కొనసాగుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి చంద్రబాబు ప్రభుత్వం మొదలుకొని తెలంగాణ లో ఇప్పటివరకు దశల వారీగా కల్లును నియంత్రించే కార్యాచరణ అమలవుతోంది అంటూ గౌడ సంఘాలు పది సంవత్సరం గరు పంతులం అయ్యే సమయంలో ఎక్సైజ్ దాడులు ముమ్మరం -అవుతుంటాయి. కేసులతో తమను వేదించొద్దు అంటూ గౌడ సంఘాలు ప్రభుత్వం పై ఒత్తిడి ఉపశమనం పొందుతున్నారు. తమది కల్లుపైనే ఆధారపడి సాగించే బతుకులు అంటూ విన్నవించుకున్నారు. మొత్తానికి కల్తీ లేని విధంగా, ప్రజారోగ్యం విషయంలో జాగ్రత్త తీసుకునేలా నిబంధనలు పెడుతూ వెసులుబాటు కలిగిస్తున్నారు. అయితే కల్లు ప్రకృతి పరంగా దొరికే చెట్ల పానీయం కాగా స్వచ్ఛమైన కల్లు విక్రయాలు సాగేందుకు గాను ఈత, తాటి చెట్లు పెంచే కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. అయితే అందుకు గౌడ, కల్లు గీత కార్మిక సంఘాలు ఏళ్ల తరబడి ప్రభుత్వం ముందు అనేక డిమాండ్లను ఉంచింది. కల్తీ లేకుండా కల్లు తయారీకి ప్రభుత్వాలే అడ్డంకి గా మారాయని ఆరోపిస్తున్నారు. కల్లును ఎక్సైజ్ శాఖ పరిధినుండి తొలగించి సహకార శాఖ పరిధిలోచేర్చాలన్న అపరిష్కృతంగా ఉందని డిమాం? విత్ర అపరపు పరిగితే చంద్రం విక్రయాలు తగ్గుతాయని కుట్ర తో అధికారులు కల్లును టార్గెట్ చేస్తున్నారు అంటూ విమర్శిస్తున్నారు. అయితే రెండు జిల్లాల్లో గత నాలుగు నెలల్లోనే దాదాపు 20 కేసుల వరకు నమోదయ్యాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 184 కల్లు గీతా సహకార సంఘాలు ఉండగా 596 టి ఎఫ్ టి లు ఉన్నాయి. మొత్తానికి వేలాది కుటుంబాలు కల్లు గీత వృత్తి పై ఆధారపడ్డారు. కల్లు పై కేసులతో వారంతా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని సిద్ధమయ్యారు. ఇటీవలే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వారంతా తమ గోడు ను వెళ్లబోసుకున్నారు. మహేష్ గౌడ్ సొంత జిల్లాలో సైతం పోలీసు, ఎక్సైజ్ దాడులు పెరగడంతో ఆయనపై ఒత్తిడి పెంచుతున్నారు. కేసులు నమోదు చేస్తూ తమని ఆర్థికంగా దెబ్బ తీయడం తో పాటు బెయిల్ లేకుండా నెలల తరబడి జైల్లోనే ఉంచుతున్నారు అంటూ వాపోతున్నారు. కామారెడ్డి, భిక్నూర్, బిచ్కుంద, బోధన్, నిజామాబాద్, నందిపేట లో నమోదైన కేసుల్లో అనేకమంది గౌడ్ లపై తప్పుడు కేసులు సైతం నమోదు చేసినట్లు గీత కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# గోషామహల్ స్టేడియంలో పోలీస్ స్మారక పరేడ్.. పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్ గోషామహల్:అక్టోబర్ 19**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియం లో పోలీస్ స్మారక పరేడ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ఆయన నివాళు లర్పించారు. తీవ్రవాదం, నక్సలిజం, మవోయిజం, ఇతర అసాంఘిక శక్తులను ఎదుర్కొనే క్రమంలో వీర మరణం పొందిన ప్రతి పోలీస్‌కు శ్రద్ధంజలి ఘటించారు. తమ కుటుంబాలకు సైతం లెక్క చేయకుండా ధైర్య సాహసాలను ప్రదర్శించి సమాజ శ్రేయస్సు కోసం ప్రాణాలర్పించిన వీరుల సేవలు చరిత్రలో నిలిచి పోతాయని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

# దళితులపై సర్పంచ్ తో సహా అయన అనుచరులు దాడికి పాల్పడిన వారిపై డి.ఎస్.పితో పూర్తి విచారణ చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని మాదిగ జనచైతన్య సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు యాదోస్ శివకుమార్ డిమాండ్

**మనోహరాబాద్ మన దునియా :**




మండల కేంద్రంలో కొనాయపల్లి పిటి గ్రామంలో బతుకమ్మ పండగకి డప్పులు కొట్టలేదనే విషయంలో సర్పంచ్ మన్నె కళ్యాణ్ వారి అనుచరులతో ముకుమ్మడిగా కలిసి దళితులపై దాడి చేశారని మేము అధికారంలో ఉన్నన్ని రోజులు ఇలానే ఉంటుందని అలాగే ఊర్లో ఎటువంటి పనికైనా డప్పులు అవసరం లేదని, చప్పట్లు కొట్టుకుంటు మా కార్యక్రమాలు మేమే చేసుకుంటామని హెచ్చరించారని మీరు ఏ విషయంలో డిమాండ్ చేయవొద్దని దళితులపై సర్పంచ్ దాడి చేయించారని తెలిపారు.దళితులపై కులం పేరుతో ద్వేషించి కట్టెలతో కొట్టి, కాళ్ళతో తన్ని గాయపరిచారని అలాగే గ్రామ పంచాయతీలో పారిశుద్ధ కార్మికులను మహిళలు అని చూడకుండా కట్టెలతో కొట్టి గాయపరచారన్నారు. దాడికి పాల్పడిన వారిపై మంగళవారం రోజు దసరా పండుగ ఉన్నందున బుధవారం రోజు గ్రామంలో పూర్తి విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాదిగ జన చైతన్య సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షులు యాదస్ శివకుమార్ డిమాండ్ చేశారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 22, 2026

# క్యాన్సర్ బాధితుడికి సకాలంలో తెల్ల రక్త కణాల అందజేత

దసరా పండుగ రోజు రక్త దానానికి ముందుకు రావడం అభినందనీయం

44 వ సారి రక్త దానం చేసిన లక్కబత్తిని రవికుమార్

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు

**నిజామాబాద్ జిల్లా మన దునియా**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఎల్లంపేట గ్రామానికి చెందిన చిన్న రాజయ్య (45) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండడంతో వైద్యులు అత్యవసరంగా ఏ పాజిటివ్ తెల్ల రక్త కణాలు అవసరమని తెలియజేయడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు ను సంప్రదించడంతో ఆయన వెంటనే స్పందించి రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న దోమకొండ మండల కేంద్రానికి చెందిన లక్కబత్తిని రవికుమార్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి 44 వ సారి తెల్ల రక్త కణాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి కుటుంబాలతో ఆనందంగా సంతోషంగా గడుపుతారు కానీ నిస్వార్థపరులైన రక్తదాతలు ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడడానికి పండుగను సైతం పక్కనపెట్టి తెల్ల రక్త కణాలను అందజేయడం అనేది లక్కబత్తిని రవికుమార్ మానవత్వానికి నిదర్శనంగా కనబడుతుందని అన్నారు. ఎవరికి ఏమైతే మనకేంటి మనం బాగున్నాం కదా మనకు ఇతరులతో ఏమి సంబంధం అనుకునే నేటి సమాజంలో ఎలాంటి సంబంధం లేకపోయినా రక్త బంధంతో ప్రాణాలు కాపాడుతున్న రక్తదాతలు నిస్వార్థ సేవకులని వారి సేవలను గుర్తించాల్సిన అవసరం సమాజానికి ఎంతైనా ఉందని అన్నారు. రక్తదాతకు అభినందనలు తెలియజేయడం జరిగింది.




# రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరిస్తా రెడ్ క్రాస్ నూతన కార్యవర్గం ను అభినందించిన ఎంపీ అరవింద్ ధర్మపురి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ శాఖకు తన వంతు సహకారం అందిస్తానని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ బ్రాంచ్ చైర్మన్ పోతన్ కర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు బుధవారం న్యూ హౌసింగ్ బోర్డులోని ఎంపీ కార్యాలయంలో ధర్మపురి అరవిందును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీకి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించి, సంస్థ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కమిటీ సభ్యులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ధర్మపురి అరవింద్ నూతన కమిటీకి అభినందనలు తెలుపుతూ రెడ్ క్రాస్ అభివృద్ధికి తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ సీను నాయక్, ట్రెజరర్ కెంపుల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు దీకొండ యాదగిరి,సభ్యులు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, సుభాష్ పద్మ తదితరులు పాల్గొన్నారు.





# పురావస్తు శాఖ చట్టాలపై పార్లమెంట్ లో ప్రశ్న లేవనేత్తా లని ఏం. పీ. కి విజ్ఞప్తి





**ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 21: మన దునియా**

– భారతదేశం లోని పురావస్తు శాఖ పురాతన కట్టడాల మరమ్మత్తుల విషయంలో పార్లమెంట్ చట్టసభలో ప్రశ్న లేవనేత్తాలనికోరుతూ అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి నిజామా బాద్ పార్లమెంట్ సభ్యులైన ధర్మపురి అరవింద్ ను బుధవారం రోజు విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి న వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా అల్లకొండ ఖిల్లా 1059 లో అల్లయ్య కొండయ్య హయాంలో అల్లకొండ ఊరు నిర్మితమైందని పురాతన కట్టడాలను మరమ్మత్తులు చేయాలంటే పాత చట్టాలు అడ్డు వస్తున్నాయని పురావస్తు శాఖ అధికారులు అంటున్నారని దీంతో అనేక పూర్వ కట్టాడాలు శిథిలావస్థలో ఉన్నాయని, పురాతన కట్టడాలు పాత చట్టాల సవరణ పార్లమెంట్ లోనే సవరణ చేస్తే దేశంలోని పురాతన కట్టడాలు మరమ్మత్తులు చేయడమే కాకుండా పురాతన కట్టడాలు భావితరాల వారికి చరిత్ర గురించి తెలుస్తూశీదని,వచ్చే పార్లమెంటు సమావేశంలో ఈ విషయంపై ప్రశ్న లేవ నేత్తాలని ఏం.పీ అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి కార్యనిర్వా హక అధ్యక్షులు బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు కార్యదర్శి డాక్టర్ పవన్ కుమార్, బ్రాహ్మణపల్లి జగదీశ్వర్ సూత్రావే సంతోష్ కుమార్ మరియు తెలంగాణ ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు బిజెపి నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్ ఎంపీ విజ్ఞప్తి చేశారు.

**స్పందించిన ఎంపీ**

భావితరాల వారికి పురాతన కట్టడాల రక్షణ కోసం పూర్వ ప్రభుత్వాలు తెచ్చిన పాత చట్టాలపై పార్లమెంట్లోప్రశ్న లేవ నేత్తుతానని ధర్మపురి అరవింద్ హామీ ఇవ్వడమె కాకుండా ఈ విషయాన్ని పార్లమెంట్ లో "ప్రశ్న నోట్" తయారు చేయాలని ఎం.పీ. అధికార కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేయడం విశేషం. ఆయన అన్నారు.

# ఇందల్వాయిలో కల్తీ ఆహారం జోరు

- పట్టించుకోని అధికారులు మాంసం తో పాటు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కుళ్ళిపోయిన మాంసంతో వంటకాలు







**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:ఇందల్వాయి**

ఇందల్వాయి మండల కేంద్రంలో కల్తీ ఆహారం జోర్ అందుకుంది, మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో కూలిపోయిన మాంసంతో పాటు కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటం ఆనవైతిగా వస్తుందని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు, ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని తెలిసినప్పటికీ డబ్బు సంపాదించడం లక్ష్యంగా కల్తీ పదార్థాలను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలను ప్రాణంగా పెడుతున్నారని విమర్శలు ఉన్నాయి, కల్తీ పదార్థాలకు నేడు నిలయంగా ఇందల్వాయి మండలం నిరుస్తుందని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు, కల్తీ పదార్థాలు విక్రయిస్తూ లక్షల రూపాయలు సంపాదిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని మరణానికి చెందిన పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కుళ్ళిపోయిన మాంసంతో చేసిన వంటకాలు పలువురిని విస్మయానికి గురిచేస్తున్నాయి, కూలిపోయిన మాంసంతో వేడి వేడి ఆహారం అంటూ నాణ్యత ప్రమాణాలు లేకుండా యజమానులు డబ్బుకు బానిసై వంటకాలు చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తక్షణమే జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇందల్వాయి మండలం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కుళ్లిపోయిన మాంసం విక్రయాలతో పాటు కుళ్లిపోయిన మాంసంతో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను నిర్వహిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు, దీనిపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవాలని ఇందల్వాయి మండలానికి చెందిన ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# డీజే అనుమతి కోసం గ్రామస్తుల ధర్నా.. గాంధారిలో ట్రాఫిక్ జాం

- దుర్గామాత శోభాయాత్రలో డీజేకు అనుమతి ఇవ్వకపోవడంతో భక్తులు ధర్నాకు దిగారు.

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి క్రైమ్ :**





కామారెడ్డి జిల్లా గాంధారి మండలం కేంద్రంలో దుర్గాదేవి శరన్నవరాత్రులు ముగిసిన సందర్భంగా మండల కేంద్రంలో దుర్గామాత విగ్రహంతో స్వాములు, గ్రామస్తులు శోభాయాత్ర నిర్వహించారు. అయితే యాత్రలో భాగంగా పోలీసులు డీజేకు అనుమతి ఇవ్వలేదు.గాంధారి డీజే పర్మిషన్ ప్రొటెస్ట్ నాలుగు గంటలుగా ట్రాఫిక్?జాం..దీంతో గ్రామస్తులు రోడ్డుపై ధర్నాకు దిగారు. యాత్ర సందర్భంగా డీజేకు అనుమతివ్వాలని గ్రామస్తులు కోరగా పోలీసులు నిరాకరించారు. చిన్నబాక్స్?కు మాత్రమే ఎస్సై మహేందర్? అనుమతించారు. కానీ గ్రామస్తులు డీజే కావాలని పట్టుబట్టి ధర్నాకు దిగడంతో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆ ప్రాంతంలో ట్రాఫిక్? జాం ఏర్పడింది. ఈ క్రమంలో ఎస్సై డీఎస్పీకి గాంధారిలో పరిస్థితిని ఫోన్?లో వివరించారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 22, 2026

# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం - కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**విధి నిర్వహణలో పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**



కామారెడ్డి: విధి నిర్వహణలో పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ (కలెక్టర్ ఆశిష్ సంగవాన్ ) అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పోలీస్ కార్యాలయ ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్ద ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి నివాళులర్పించారు. పోలీస్ విధి నిర్వహణలో ప్రాణత్యాగం.. కలెక్టర్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల స్ఫూర్తి, విలువలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని తెలిపారు. సమాజ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే శాంతిభద్రతలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు, దేశ అంతర్గత భద్రతలో పోలీసులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ప్రజల రక్షణకు అంకితమవుతున్నారని తెలిపారు. అటువంటి మహనీయులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని అన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ఏవైనా సమస్యలు ఉంటే ఏ సమయంలోనైనా తనను వచ్చి కలవవచ్చని, వెంటనే వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రం కోసం విధి నిర్వహణలో..ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ దేశం కోసం, రాష్ట్రం కోసం విధి నిర్వహణలో తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులను స్మరించుకునే రోజు అక్టోబర్ 21 అని తెలిపారు. ఆ మహనీయుల జ్ఞాపకార్థం ప్రతి ఏడాది పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. జవానులు, పోలీసులు విధి నిర్వహణలో కర్తవ్యానికి ప్రాధాన్యమిస్తూ దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులను ఎదుర్కొంటూ 154 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురు అమరులయ్యారని తెలిపారు. కామారెడ్డి జిల్లా నుంచి ఇప్పటివరకు ఏడుగురు పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, డీఎస్పీలు మధుసూదన్, విఠల్ రెడ్డి, శ్రీనివాసరావు, గట్టుమల్లు, ఉదయ్ భాస్కర్ పాల్గొన్నారు.

# సిద్దిపేట కమీషనరేట్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**మన దునియా,సిద్దిపేట:అక్టోబర్ 21**

సిద్దిపేట: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. దేశ రక్షణ కోసం, ప్రజల ప్రాణాస్తుల రక్షణకై విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు సిద్ధిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, ఐపీఎస్, అదనపు డీసీపీలు, అధికారులు నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపి రష్మి పెరుమాళ్ మాట్లాడుతూ,పోలీస్ శాఖ అనేది ప్రతిరోజూ 24 గంటలూ పనిచేసే విభాగామని, పండుగలు, సెలవులు అనే తేడా లేకుండా సిబ్బంది నిరంతరం ఆన్ డ్యూటీలో ఉంటూ ప్రజల రక్షణ కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ వద్ద చైనా సైన్యం పొంచి దాడి చేసిన ఘటనలో వీరమరణం పొందిన పోలీస్ సిబ్బంది అత్యున్నత త్యాగాలను స్మరించుకుంటూ, నాటి నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 21ని 'పోలీస్ కొమెమరేషన్ డే' (అమరవీరుల సంస్మరణ దినోత్సవం)గా జరుపుకుంటున్నామని తెలిపారు.విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను, వారి త్యాగాలను డిపార్ట్‌మెంట్ ఎప్పటికీ మరచిపోదని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేరుగా సంప్రదించవచ్చని, సిద్ధిపేట సిపిగా తాను మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా దేశమంతటా పోలీస్ ఉన్నతాధికారులు అమరవీరుల కుటుంబాలకు ఇదే ప్రామిస్ చేస్తున్నారని, ఇంతటి అత్యున్నత త్యాగం చేసినా వారి కుటుంబ సంక్షేమానికి పోలీస్ డిపార్ట్మెంట్ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబ సభ్యులతో సిపి గారు ప్రత్యేకంగా మాట్లాడి, వారి కుటుంబ పరిస్థితులను మరియు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు విన్నవించిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇస్తూ, అమరవీరుల కుటుంబ సభ్యులను గౌరవించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది విశేష సంఖ్యలో పాల్గొన్నారు.



# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి - కలెక్టర్ సీపీ సాయి చైతన్య

**పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయిచైతన్య అన్నారు.**



**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

: పోలీస్ మార్టీర్స్ డే శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కలెక్టర్ ఇలా త్రిపాఠి, సీపీ సాయిచైతన్య అన్నారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్?లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**పోలీస్ మార్టీర్స్ డే అమరవీరుల స్థూపం వద్ద నివాళులు**

పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి కలెక్టర్? (కలెక్టర్ పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహశక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతిఒక్కరి కనీస బాధ్యత అని గుర్తుచేశారు. శాంతిభద్రతల పరిరక్షణ విధుల్లో పోలీసులు అనునిత్యం నిమగ్నమై ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. ఈ నేపథ్యంలోనే గతేడాది జిల్లాకేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే సీసీఎస్ కానిస్టేబుల్ వీర మరణం పొందారని గుర్తు చేశారు. పోలీసు అమరుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**దేశవ్యాప్తంగా 154మంది పోలీసులు..**

పోలీస్ కమిషనర్ సాయిచైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 154 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 21 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని పేర్కన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇప్పటికే 11 మందికి ఇంటిస్థలాలు కేటాయించామని, మిగతా పది కుటుంబాలకు వారు కోరిన మేరకు కామారెడ్డి, మాక్లూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థలాలు కేటాయించేలా రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. అమరుల కుటుంబాలు తమ సాధకబాధకాలు తెలియజేసేందుకు వరుసలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక అధికారిని నియమిస్తామని తెలిపారు. జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. అదనపు డీసీపీ శుభం నగ్రాలే, ఏసీపీ (ఏఆర్) కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన దసరా సెలవులు - పునఃప్రారంభం కానున్న పాఠశాలలు

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 21**

తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన సుదీర్ఘమైన దసరా పండుగ సెలవులు ముగింపు దశకు వచ్చాయి. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 22తో ఈ వేకేషన్ అధికారికంగా పూర్తి కానుంది.దీంతో అక్టోబర్ 23 (శుక్రవారం) నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు తిరిగి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు మళ్లీ క్లాసులకు హాజరు కావాల్సి ఉంటుంది.పండుగ కోసం సొంత ఊళ్లకు, నగరాల నుండి గ్రామాలకు వెళ్లిన కుటుంబాలు తిరిగి హైదరాబాద్ ప్రయాణమవుతున్నాయి. దీనివల్ల బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు రిటర్న్ ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ముఖ్యంగా విజయవాడ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ రూట్లలో అదనపు సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. రైల్వే శాఖ కూడా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది.హైదరాబాద్ ప్రవేశ మార్గాలైన ఉప్పల్, ఎల్బీ నగర్, కూకట్పల్లి టోల్ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. సెలవులు ముగియడంతో పాఠశాలల యాజమాన్యాలు కూడా విద్యాబోధనకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. రాబోయే రోజుల్లో బతుకమ్మ, దసరా సెలవుల వల్ల జరిగిన సిలబస్ లోటును భర్తీ చేసేందుకు వీలుగా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాలు తెలిపాయి.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 22, 2026

# పోలీసు అమరులకు ఘన నివాళి

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం -- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్

**మన దునియా,వరంగల్:అక్టోబర్ 21**

అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమకొండలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లోని అమరుల స్తూపం వద్ద హనుమకొండ,వరంగల్ జిల్లాల కలెక్టర్లు మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపీఎస్ గారు పోలీసు అమరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ రక్షణ కోసం, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులకు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత ఐపీఎస్ గార్లు, అమరవీరుల కుటుంబ సభ్యులు,అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా , వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆదేవిదంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధినిర్వహణలో ఇప్పటివరకు 25 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది అమరులయ్యారని. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేనివని, వారి సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు గౌరవాభివందనాలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భద్రత, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అమరుల కుటుంబ సభ్యులతో కలిసి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు, అమరుల కుటుంబాల సంక్షేమం కోసం పోలీస్ శాఖ కట్టుబడి ఉన్నదని కమిషనర్ గారు తెలిపారు, ప్రభుత్వంతో చర్చించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపి గారు అమరుల కుటుంబాలకు గిఫ్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డిసిపి పరిపాలన రాయల ప్రభాకర్ రావు, మిగతా అడిషనల్ డిసిపిలు బాలస్వామి, సురేష్, శ్రీనివాస్, ఏసీపీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కార్మిక హక్కుల పరిరక్షణకు అక్టోబర్ 25న హైదరాబాద్‌లో మహాధర్నా

## కరపత్రాలు, గోడపత్రికలు ఆవిష్కరించిన రామగుండం పారిశ్రామిక కార్మిక సంఘం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 21 మన దునియా**

అసంఘటిత రంగ కార్మికుల హక్కులను పరిరక్షించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 25న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ (ఆర్ఐడబ్ల్యూయూ–సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీపీసీ ప్లాంట్ గేట్–2 వద్ద మహాధర్నాకు సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు దండ రాఘవరెడ్డి మాట్లాడుతూ.. కార్మికుల శ్రమను దోచుకునే విధంగా ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ, వాటికి అనుగుణంగా కనీస వేతనాలు పెంచకపోవడంతో కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కార్మికులకు నెలకు రూ.42 వేల కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు.పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కార్మికులపై 10 నుంచి 12 గంటల పని భారం మోపేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ, కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధానాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. దేశ సంపదగా ఉన్న ఎన్టీపీసీ,




బొగ్గు గనులు సహా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిర్వహించే ఈ మహాధర్నాకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ రంగాల కార్మికులు, ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని నాయకులు కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు కాదాసి మల్లేష్, కే. రాజకుమార్, దర్ని రాజయ్య, డి. వెంకన్న, ఎం. శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, బి. శ్రీనివాస్, నరసయ్య, దేవేందర్ రెడ్డి, రామ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మూకమామిడిలో నూతన త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

## - మండల ఏఈ సురేష్ కు ధన్యవాదాలు

## తెలిపిన సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మీ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /అక్టోబర్ 21 మన దునియా**

ములకలపల్లి:మూకమామిడి గ్రామ పంచాయతీలో బుధవారం త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో మంచినీటి సమస్య కు అంతరాయం ఏర్పడింది.సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి.వెంటనే మండల విద్యుత్ అధికారి ఏఈ సురేష్ కు సమస్యను తెలియపరచగా,ఆయన వెంటనే స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్ ను అమర్చారు.దీంతో మంచినీటి సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించింది.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ..త్రీఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపోయి,ప్రజలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలపగా మండల విద్యుత్ ఏఈ సురేష్ కు సమస్యను వివరించగా,విద్యుత్ ఏఈ సురేష్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి,ఉన్నతాధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించి అమర్చారని తెలిపారు.వెంటనే స్పందించి గ్రామ మంచినీటి సమస్యను తీర్చిన మండల ఏఈ సురేష్ గారికి,విద్యుత్ శాఖ సిబ్బందికి గ్రామ పంచాయతీ తరపున,గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.గ్రామ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడడమే తమ ప్రధాన లక్ష్యమని,భవిష్యత్తులో కూడా ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్,పంచాయతీ సిబ్బంది మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# 45 ఏళ్లుగా కొనసాగుతున్న గోదావరిఖని అకాడ ప్రదర్శన

## అంతరించిపోతున్న యుద్ధకళల పరిరక్షణకు పరిశ్రమలు ప్రోత్సాహం అందించాలి

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 21 మన దునియా**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని విద్యానగర్‌లోని జై (భారత్) హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో మంగళవారం అక్టోబర్ 20న నిర్వహించిన అకాడ ప్రదర్శన ఆకట్టుకుంది. వస్తాదులు మచ్చ శంకర్, జాఫర్ నేతృత్వంలో కళాకారులు, చిన్నారులు విద్యానగర్ నుంచి గోదావరిఖని కోదండ రామాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఇందులో కర్రసాము, డాలు, కత్తి, కాంద, రంగ్‌బాన, స్టార్ తదితర యుద్ధవిద్యా విన్యాసాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు అతిథులు మాట్లాడుతూ, గోదావరిఖని దసరా వేడుకల్లో అకాడ ప్రదర్శనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గత 45 ఏళ్లుగా క్రమం తప్పకుండా ఈ ప్రదర్శనను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అంతరించిపోతున్న సంప్రదాయ యుద్ధకళలను కాపాడుతూ, భావితరాలకు అందిస్తున్న వస్తాదులు, కళాకారులను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కళలను మరింత విస్తరించేందుకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని సంస్థలు ముందుకు రావాలని సూచించారు. కళాకారులకు ప్రోత్సాహం అందించడంతోపాటు, శిక్షణకు అనువైన స్థలాన్ని కేటాయించి, యుద్ధవిద్యల అభివృద్ధికి సహకరించాలని కోరారు. గోదావరిఖని చౌరస్తాలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్‌తోపాటు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకుడు ఆసంపల్లి వాసు, బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకురాలు కందుల సంధ్యారాణి, బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చిలుక భారతి స్వయంగా అకాడ విన్యాసాలు ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ ఫజల్ బేగ్, బీఎంఎస్ నాయకుడు గాలిపెల్లి తిరుపతి, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు నిట్టూరి జీవన్‌బాబు, నృత్య శిక్షకులు గౌరేష్, సర్వేష్, విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను వస్తాదులు మచ్చ శంకర్, జాఫర్



సన్మానించగా, అతిథులు సైతం వస్తాదులను సత్కరించారు.అకాడ కెప్టెన్లు కండె సమ్మయ్య, శ్రీనివాస్, మచ్చ విశ్వాస్, దామోదర్, నవీన్, జనగామ శ్రీనివాస్, రమేష్‌తోపాటు కళాకారులు నెహ్రూ, పులి మహేష్, రవి, నరేష్, రాజ్‌కుమార్, సాయి, కళ్యాణ్, తరుణ్, రంజిత్, టిప్పు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు ప్రదర్శనను తిలకించారు. అకాడ ప్రదర్శన విజయవంతానికి సహకరించిన అతిథులు, కళాకారులు, ప్రజలు, నిర్వాహకులకు అకాడ కెప్టెన్ మచ్చ విశ్వాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండం ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం ఎప్పుడు?

## భూమి కేటాయింపు నుంచి నిర్మాణ అనుమతుల వరకు వివరాలివ్వాలి

## ఏడు రోజుల్లో కార్యాచరణ నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను కోరిన ఎంపీ వంశీకృష్ణ

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 21 మన దునియా**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతిపాదించిన ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణంపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆసుపత్రి ఏర్పాటుకు సంబంధించి భూమి గుర్తింపు, కేటాయింపు, పరిపాలనా అనుమతులు, నిధుల మంజూరు, నిర్మాణ పనుల పురోగతిపై సమగ్ర వివరాలు అందించాలని సూచించారు. ఈ మేరకు ఏడు రోజుల్లో కార్యాచరణ నివేదిక సమర్పించాలని కోరారు.ఆసుపత్రి నిర్మాణానికి భూమిని గుర్తించారా? గుర్తించిన స్థలం ఎక్కడ ఉంది? సర్వే నంబరు, విస్తీర్ణం ఎంత? భూమిని అధికారికంగా ఈఎస్ఐ సంస్థకు బదిలీ చేశారా? జిల్లా యంత్రాంగం నుంచి ప్రతిపాదనలు ఎప్పుడు పంపించారు? పరిపాలనా, ఆర్థిక అనుమతులు మంజూరయ్యాయా? ఇంకా ఏవైనా అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయా? అనే అంశాలపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఎంపీ కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పనిచేస్తున్న నేపథ్యంలో వారికి, వారి కుటుంబ సభ్యులకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు కల్పించడంలో ఈఎస్ఐ ఆసుపత్రి కీలకమని వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆసుపత్రి ఏర్పాటులో జాప్యానికి గల కారణాలను గుర్తించి, ప్రాజెక్టు ప్రస్తుతం ఏ దశలో ఉందో వెల్లడించాలని కోరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com